'గరికపాటి' వ్యాఖ్యలపై

28 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు

- ప్రభుత్వం స్పందించాలని డిమాండ్
- రౌండ్ టేబుల్‌లో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేద పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని, వారి చదువులను కించపరుస్తూ గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు సంయుక్తంగా నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. గరికపాటిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో గురువారం నిర్వహించిన ఈ రౌండ్‌టేబుల్‌కు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. గరికపాటి మాటలన్నీ యథాలాపంగా అన్నవి కాదని, ఎన్నో ఏళ్ల నుంచి కప్పిపుచ్చుకున్న కసి, విద్వేషం ఉన్నాయని విమర్శించారు. ఆ విద్వేషంతోనే పేద పిల్లలు చదువుకోవడం మీద తన అక్కసునంతా వెళ్లగక్కారని తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చారిత్రక, ఆర్థిక, సామాజిక సందర్భంలో పురుడు పోసుకున్నదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1925లో మద్రాసు నగరంలో అంకురార్పణ జరిగిందని తెలిపారు.

2001లో సుప్రీంకోర్టు మధ్యాహ్న భోజనం పిల్లల ప్రాథమిక హక్కుగా పేర్కొంటూ తప్పనిసరి చేసిందని పేర్కొన్నారు. ఈ చరిత్ర పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికపాటికి తెలియదా అని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనం లక్ష్యం బడుల్లో పిల్లల చేరికలను, హాజరు పెంచడం, డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడం, పౌష్టికాహారం అందించడం అనే గొప్ప లక్ష్యాలతో నడుస్తుందని తెలిపారు. అటువంటి పథకాన్ని కించపరుస్తూ మాట్లాడిన గరికపాటి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 11.80 కోట్లు కంటే ఎక్కువమంది విద్యార్థులు ప్రతిరోజూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. ఒక్క పూటైనా తిండి దొరుకుతుందని బడులకు పంపిస్తున్న తల్లిదండ్రులు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కఠోర సత్యాలు గరికపాటి చెవికెక్కక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా అన్ని పాఠశాలల్లో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

ఎపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. గరికపాటి వాఖ్యలు ఏదో పొరపాటున మాట్లాడింది కాదని, ప్రభుత్వాలు తమ ఎజెండా ఇటువంటి ప్రవచనకర్తల ద్వారా మాట్లాడిస్తున్నాయని విమర్శించారు. గతంలో కూడా అనేక అంశాలపై గరికపాటి వివాదాస్పదంగా ప్రసంగించారని తెలిపారు. ప్రభుత్వం గరికపాటి వ్యాఖ్యలపై మౌనం వహించడం అంటే సమర్థిస్తున్నారనే అనుమానం కలుగుతుందని అన్నారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఇప్పటికే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న పరిస్థితుల్లో గరికపాటి వ్యాఖ్యలు అత్యంత శోచనీయమని అన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని అడగాల్సిందిపోయి వద్దనే వాదనను తీసుకురావడం సిగ్గుచేటని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల సంఘం నాయకులు లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అనేక దేశాలు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాయని, పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఇంకా మెరుగ్గా అందించాలని డిమాండ్ చేయాల్సింది పోయి ఇటువంటి వ్యాఖ్యలు బాధాకరమన్నారు. పిల్లలను శోభనం పెళ్లికొడుకులతో పోల్చడం ఏమిటని ప్రశ్నించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, జెవివి రాష్ట్ర నాయకులు మురళీధర్, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, పిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం నాయకులు సూర్యారావు, జిఎస్‌పిఎస్ నాయకులు వెంకట్రావు, మేథ్స్ అధ్యాపకులు లెనిన్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సుప్రజ, సిఐటియు నాయకులు కమల, మధ్యాహ్న భోజన కార్మికులు చిన్నారి తదితరులు తీర్మానానికి మద్దతు తెలుపుతూ మాట్లాడారు.

ట్రాలీని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

- ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరంలో 216 జాతీయ రహదారిపై పేరవరం జంక్షన్ వద్ద ఆర్‌టిసి బస్సు లారీట్రాలీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రయాణికులు, పోలీసుల కథనం ప్రకారం... రాజమహేంద్రవరం నుంచి తునికి 53 మంది ప్రయాణికులతో ఆర్‌టిసి బస్సు గురువారం బయల్దేరింది. ఈ బస్సు ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో పేరవరం సెంటర్‌కు చేరుకున్న సమయంలో బస్సు ముందు వెళ్తున్న లారీ ట్రాలీ ఆటో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక ఉన్న ఆర్‌టిసి బస్సు ట్రాలీ వెనక భాగాన్ని ఢీకొంది. బస్సు ముందు భాగంలో కూర్చున్న ఆరుగురు మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని అంబులెన్సులో ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన పల్లి రాణి తలకు గాయం కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ తరలించినట్లు వైద్యులు తెలిపారు. కండక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు తెలిపారు.

మెటాలో 700 ఉద్యోగులపై వేటు

శాన్‌ఫ్రాన్సిస్కో : ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా తన రియాలిటీ ల్యాబ్స్, సేల్స్, ఫేస్‌బుక్ విభాగాల్లోని 700 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ వేటు ప్రకటనకు ముందే టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం రూ.8,600 కోట్ల భారీ స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించడం ఇప్పుడు టెక్ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారితీసింది. ఎఐ రంగంలో పెట్టుబడులు పెంచుతున్న క్రమంలో ఈ ఏడాది సుమారు 16,000 మందిని తొలగించాలని మెటా భావిస్తోంది. మరోవైపు అత్యున్నత నైపుణ్యాలు కలిగిన కీలక అధికారులు సంస్థను వీడకుండా ఉండేందుకే వచ్చే ఐదేళ్లలో దాదాపు 921 మిలియన్ డాలర్ల (రూ.8600 కోట్లు) మేర అదనపు వేతన పరిహారాన్ని కల్పించేలా ఈ ప్యాకేజీని రూపొందించింది. సామాన్య ఉద్యోగులపై వేటు వేస్తూ, అగ్రశ్రేణి అధికారులకు వేల కోట్ల నజరానా ప్రకటించడంపై సాధారణ టెక్ ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

ప్రయివేటు బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు..

- నాయకత్వ స్థాయిల్లో కలహాలు..
- పాలన లోపాలపై ఇన్వెసర్ల ఆందోళన
- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌తో తీవ్ర చర్చ

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

భారత ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు పెరుగుతోన్నాయి. గతంలో మొండి బాకీలతో ఇబ్బందులు పడగా.. ఇప్పుడు పాలనపరమైన లోపాలు, నాయకత్వ పద్ధతులతపై కలహాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్‌టైం ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా బ్యాంకింగ్ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇంతకంటే ముందు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన రూ.590 కోట్ల ప్రభుత్వ నిధుల మళ్లింపు ఉదంతం, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో మున్సిపల్ కార్పొరేషన్ నిధుల గందరగోళం, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో అకౌంటింగ్ లోపాలు ప్రయివేటు బ్యాంకింగ్ వ్యవస్థలోని నిర్వహణ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. గతంలో ఎస్ బ్యాంక్ ఎదుర్కొన్న పాలనా పరమైన సంక్షోభాన్ని ఇవి మళ్లీ గుర్తు చేస్తున్నాయి. ఇటీవల ప్రయివేటు బ్యాంక్‌ల్లో నెలకొన్న గందరగోళంతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ గత మూడు నెలల్లో సుమారు 9.88 శాతం పడిపోయింది. ప్రయివేటు రంగ విత్త దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి సూచీ ఏకంగా 21 శాతం క్షీణించింది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో సంక్షోభం..

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్ టైమ్ ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా ఆ బ్యాంక్ గవర్నెన్స్‌పై ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. బ్యాంకులోని కొన్ని పద్ధతులు తన నైతిక విలువలకు అనుగుణంగా లేవని ఆయన పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనికి తోడు క్రెడిట్ సూయిస్ బాండ్ల అమ్మకంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను బ్యాంకు తొలగించింది. ఈ పరిణామాల వల్ల కేవలం వారం రోజుల్లోనే బ్యాంకు మార్కెట్ విలువ రూ.87,000 కోట్లు ఆవిరయ్యింది. ఈ విషయంలో ఆర్‌బిఐ క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ ఇన్వెస్టర్లు మాత్రం బ్యాంకు అంతర్గత క్రమశిక్షణపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో నిధుల మళ్లింపు..

హర్యానా ప్రభుత్వ నిధులకు సంబంధించి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో సుమారు రూ.590 కోట్ల భారీ మోసం వెలుగుచూసింది. నకిలీ సంస్థలను సృష్టించి, ఫోర్జరీ చేసిన డెబిట్ మెమోల ద్వారా ప్రభుత్వ ఖాతాల నుండి నిధులను మళ్లించినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఆరుగురు బ్యాంకు ఉద్యోగులతో సహా 11 మందిని అరెస్ట్ చేయగా, బ్యాంకు ఇప్పటికే ప్రభుత్వానికి అసలు, వడ్డీతో కలిపి రూ.583 కోట్లు తిరిగి చెల్లించాల్సి వచ్చింది.

కోటక్ లెక్కల్లో తేడాలు..

హర్యానలోని పంచకుల మున్సిపల్ కార్పొరేషన్ డిపాజిట్లకు సంబంధించి సుమారు రూ.150 కోట్ల వ్యత్యాసం ఉన్నట్లు నివేదికలు రావడంతో కోటక్ మహీంద్రా బ్యాంక్ వార్తల్లోకి ఎక్కింది. మున్సిపల్ కార్పొరేషన్ ఫిర్యాదు మేరకు ఖాతాలను సరిచూస్తున్నామని ఆ బ్యాంక్ తెలిపింది. ఇప్పటికే మెజారిటీ నిధులను సరిపోల్చామని తెలిపింది.

ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో అకౌంటింగ్ లోపాలు

మరో ప్రయివేటు రంగ సంస్థ ఇండుస్‌ఇండ్ బ్యాంక్‌లో గతేడాది జరిగిన అకౌంటింగ్ లోపాల కారణంగా మార్చి 2025 త్రైమాసికంలో బ్యాంకు చరిత్రలోనే అత్యధిక నష్టాలను చవి చూసింది. అకౌంటింగ్, నిర్వహణ లోపాలకు బాధ్యత వహిస్తూ ఆ సంస్థ సిఇఒ సుమంత్ కత్పాలియా, డిప్యూటీ సిఇఒ అరుణ్ ఖురానా వంటి కీలక వ్యక్తులు తప్పుకోవాల్సి వచ్చింది. ఇన్వెస్టర్లు ఇప్పుడు కేవలం బ్యాంక్‌ల లాభాలను మాత్రమే కాకుండా వాటిని నడిపే వ్యక్తుల విశ్వసనీయతను, పారదర్శకతను కూడా నిశితంగా గమనిస్తున్నారు. బ్యాంకింగ్ రంగానికి ముమ్ముందు మేనేజ్‌మెంట్‌పై విశ్వసనీయతనే అసలైన సవాలుగా మారనుంది.

చక్రవర్తి లేఖపై సెబీ విచారణ

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మాజీ ఛైర్మన్ అతను చక్రవర్తి తన రాజీనామా లేఖలో లేవనెత్తిన అంశాలపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గురువారం ప్రాథమిక విచారణ ప్రారంభించింది. బ్యాంకులోని కొన్ని పద్ధతులు తన వ్యక్తిగత విలువలకి విరుద్ధంగా ఉన్నాయన్న ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో ఇన్వెస్టర్ల ప్రయోజనాలు, కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనల ఉల్లంఘన జరిగిందా అనే కోణంలో అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ లేఖ కారణంగా బ్యాంక్ మార్కెట్ విలువ భారీగా పడిపోవడం, సమాచార వెల్లడిలో జరిగిన జాప్యం, ఇతర డైరెక్టర్ల బాధ్యతలపై సెబీ నివేదిక కోరినట్లు సమాచారం.

కేంద్ర సాయం వడ్డీలకే సరి

- మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్రం చేస్తున్న ఆర్థిక సాయం అప్పులపై వడ్డీల చెల్లింపులకే సరిపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నట్లు తెలిసింది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో ఆయన విడిగా సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన రాజధాని నిర్మాణం, చట్టబద్ధత, నియోజకవర్గ పునర్విభజన వల్ల నెలకొనే పరిస్థితులు వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. వీటిపై మంత్రివర్గ సహచరుల అభిప్రాయాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చే సొంత పన్నుల ఆదాయంలో అధికభాగం జీత భత్యాలకే సరిపోతోందని, కేంద్రం ఇచ్చే నిధులు వడ్డీలకు సరిపోతున్నాయని వ్యాఖ్యానించినట్లు సమాచారం. అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను మెరుగ్గానే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజధానికి చట్టబద్ధతపైనా స్పందిస్తూ గత విభజన చట్టంలోని సెక్షన్-5 నను సవరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిఆర్‌డిఏ చట్టంలో కూడా కొత్త రాజధానిగా అమరావతిని చేర్చాలని తీర్మానం చేస్తున్నట్లు చెప్పారు. . శనివారం జరిగే ప్రత్యేక శాసనసభ సమావేశంలో ఉదయం 11 నుంచి నాలుగు గంటల పాటు రాజధాని చట్టబద్ధతపై చర్చించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఒకటో తేదీన జరిగే కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈ తీర్మానంపై చర్చించి ఆమోదం తెలపనున్నట్లు చెప్పారు. రాజధాని చరిత్రపై ప్రజలకు వివరించేందుకు మంత్రులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవైపు అమరావతిని సమర్ధిస్తూనే ఇంకోవైపు మూడు రాజధానులంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుసరించిన వైఖరిని ప్రజలకు వివరించాలన్నారు. గతంలో ఇదే అంశంపై అప్పటి మండలి ఛైర్మన్ అరిఫ్‌పై దాడి చేసిన వైసిపి సభ్యుల అంశాన్ని మంత్రులు ప్రస్తావించారు. హైకోర్టు రాజధాని అమరావతికి అనుకూలంగా తీర్పు ఇస్తే రైతులు పూలవర్షం కురిపించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.

పునర్విభజనతో రాజకీయ అవకాశాలు

కేంద్రం తలపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఎక్కువ మందికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2029 నాటికి దీని వల్ల పరిపాలనా సౌలభ్యం కూడా పెరుగుతుందన్నారు. దీనిపైనా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల కలిగే ప్రయోజనాలపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవంపై దృష్టి : లోకేష్

ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఐటి శాఖ మంత్రి లోకేష్ సహచర మంత్రులకు సూచించారు.

వైద్య విద్యను అమ్మకానికి పెట్టొద్దు

- పులివెందుల వైద్య కళాశాల సందర్శనలో అఖిలపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రదర్శనలో ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు

పిపిపి పేరిట ప్రభుత్వ వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేయడం తగదని, భవిష్యత్‌లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకుని బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అఖిలపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ కేంద్రంలోని మెడికల్ కళాశాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా "పేదలకు వైద్య విద్యను దూరం చేయొద్దు, రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో పులివెందుల వైద్య కళాశాలను నిర్వీర్యం చేయొద్దు, పిపిపి వద్దు... ప్రభుత్వమే ముద్దు" అనే నినాదాలతో పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణం నుంచి కళాశాల చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మెడికల్ కళాశాల ముఖద్వారం ఎదుట జనచైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్‌రెడ్డి, ప్రభుత్వ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆలా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్.జగన్, ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి పట్ల వ్యతిరేకత ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి గానీ, పులివెందుల మెడికల్ కళాశాల నిర్వహణపై చూపించడం హాస్యాస్పదమన్నారు. పులివెందుల, మార్కాపురం, ఆదోని, పిడుగురాళ్ల, అరకు వంటి వెనుకబడిన ప్రాంతాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. పిసిసి అధికారి ప్రతినిధి తులసిరెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కారుకు పులివెందుల, కడప జిల్లా, రాష్ట్రం మీద కక్షతో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. ప్రొఫెసర్ రామచంద్రయ్య, సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ వసుంధర, బిసి సంఘం నాయకులు రమణ మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై కక్షతో రాయలసీమపై వ్యతిరేక చర్యలు తీసుకోవడం తగదన్నారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)
నమోదిత కార్యాలయం : 5వ అంతస్తు, టవర్ 3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్డు, కుర్లా (వ), ముంబై-400070.
నమోదిత కార్యాలయం : 4వ అంతస్తు, జానకి అవెన్యూ, నం.1-11-220/15, బృందావన్ కాలనీ, ప్లాట్ నం.2, బేగంపేట, హైదరాబాద్-500016.

ఇ-వేలం- చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2002, మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద ఇ-వేలం ద్వారా విక్రయం. సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా రుణబకాయిల రికవరీ ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, ఇతర వర్తించే ఖర్చులు, ఛార్జీల కోసం ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తి **"ఎక్కడ ఉందో అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"పైనైనా ఉంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ఈ దిగువ పేర్కొన్న ఆస్తిని రుణగ్రహీత(లు), సహరుణగ్రహీత(లు), హామీ దారు(లు) పొందిన రుణ సౌకర్యాల కోసం **మెస్సర్స్ నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)** కు తనఖా పెట్టబడినవి. ఈ దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు	లికవిడేషన్ మొత్తం	రిజర్వ్ ధర మరియు ఇఎమ్‌డి	వేలం తేది మరియు సమయం
1	**ఖద్దరాజు గోపాల కృష్ణంరాజు (రుణగ్రహీత), మహేశివభట్టు జయశ్రీ (సహ రుణగ్రహీత)** డో.నం.3-19-4/3, భూపాల్ నగర్, సబ్బారావు పేట బస్ స్టాండ్ తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి-534101.	**26.03.2026** నాటికి **ఎల్ఎఎస్ నెం.: LELRSTH0000051352** క్రింద **రూ.29,97,867.76/-** (ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల ఎనిమిది వందల అరవై ఏడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ + చట్టపరమైన ఖర్చులు.	**రూ.17,56,307/-** (పదిహేడు లక్షల యాభై ఆరు వేల మూడు వందల ఏడు రూపాయలు మాత్రమే) **బయానా మొత్తం : రూ.1,75,630/-** (ఒక లక్షా డెబ్బై ఐదు వేల ఆరు వందల ముప్పై రూపాయలు మాత్రమే)	**15.04.2026, ఉ.11 గం.ల నుండి మ.12 గం.ల మధ్య (5 నిమిషముల అపరిమిత స్వీయ పొడిగింపుతో)**

తనఖీ తేది మరియు సమయం : 07.04.2026, ఉ.11.00 గం. నుండి మ.3.00 గం. మధ్య | **భౌతిక స్వాధీనతా తేది : 15.11.2024**

సెక్యూర్డ్ అస్సెట్ వివరణ : పశ్చిమ గోదావరి జిల్లా-534101, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ క్రింద, తాడేపల్లిగూడెం కడకట్ల ఏరియా ఆర్.ఎస్.నం.281/8 లో బేరింగ్ రెసిడెన్షియల్ ప్లాట్ నం.313 మొత్తం ఆ భాగం మరియు పార్కింగ్‌లో విస్తీర్ణం 306 చ.గ.లు. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నం.312 లో సైట్, **దక్షిణం :** ప్లాట్ నం.314 లో సైట్, **తూర్పు :** పంచాయతీ రోడ్డు, **పడమర :** ప్లాట్ నం.304 లో సైట్.

గమనిక :1. వేలం ప్రక్రియ ఆన్‌లైన్‌లో **https://sarfaesi.auctiontiger.net** ద్వారా నిర్వహించబడును. కేవలం తమ ఇ-మెయిల్, ఐడి ప్రూఫ్, ఫొటోప్రూఫ్, పాన్‌కార్డ్ కలిగి, ఇఎమ్‌డిని డిమాండ్ డ్రాఫ్ట్/ ఆర్‌టిఐఎస్/ ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించిన బిడ్డర్లు మాత్రమే **ఆన్‌లైన్ ఇ-వేలంలో** పాల్గొనేందుకు అర్హులు.
2. ఆసక్తి కలిగిన బిడ్డర్లు తమ ఇఎమ్‌డిని డిమాండ్ డ్రాఫ్ట్/ఆర్‌టిఐఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించాల్సి వుంటుంది. **లబ్ధిదారుని పేరు : నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నం.: 65226845199, సర్ఫేసీ-ఆక్షన్, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, IFSC code: SBIN0001593.**
3. ఇఎమ్‌డితో సహా ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారమ్ దరఖాస్తును దాఖలు చేయుటకు చివరి తేది **:14.04.2026**
4. విక్రయం యొక్క వివరమైన నియమ నిబంధనలకోసం **https://sarfaesi.auctiontiger.net** లేదా శ్రీ.మౌలిక్ శ్రీమలి ఫోన్ : +91 6351896643/9173528727, ద్వారా లేదా హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : **Support@auctiontiger.net.** ద్వారా కానీ సంప్రదించగలరు.

మొబైల్ నెం.: 9003452898 | సం/- అధీకృత అధికారి
తేది : 27.03.2026 | నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
సమోదిత కార్యాలయం: "చోలా క్రెస్ట్", నం54 మరియు నం55, సూపర్ జి-4, తరు కి 5 ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
శాఖ చిరునామా:- 2వ అంతస్తు, డోర్ నెం.27-16-9, బ్లాక్ నెం.16, 4వ అంతస్తు, రవీంద్ర ఫ్లెజా, రాయలం రోడ్డు, భీమవరం పట్టణం, జిల్లా-పశ్చిమ గోదావరి (ఎపి)-534201.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు

కింద పేర్కొన్న రుణగ్రహీత / తనఖాదారు అయిన మీకు కంపెనీ మీపై సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద చర్యలు ప్రారంభించిందని మరియు చట్టంలోని 13 (2) కింద నోటీసును రిజిస్టర్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంటు ద్వారా మీకు పంపినట్లు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. రుణగ్రహీత చెల్లించాల్సిన బకాయిలు బట్వాడా కాకుండా తిరిగి ఇవ్వబడ్డాయి. కాబట్టి, మీరు ఇందుమూలంగా నోటీసు తీసుకొని, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు పేర్కొన్న ఖాతాలో పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని వడ్డీతో చెల్లించాలని కోరుతున్నాము. అలా చెల్లించకపోతే, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద దిగువ పేర్